
THE LARGEST CIRCULATED TELUGU DAILY
EENADU
ALPHORES KIDDORA SCHOOL
ALPHORES KIDZEE SCHOOL
ALPHORES INTERNATIONAL SCHOOL
TYKA


TYKA


TELANGANA | MAHARASHTRA
NEET | CIVIL SERVICES
TYKA


Andhra Pradesh and Telangana
Edition
TO
ATCHES
NEW YEAR
1499/-
ALPHORES

ఈనాడు
epaper.eenadu.net

# ఈఎస్ఎల్ విజేతలు వీరే..

'ఈనాడు ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్" ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఎస్.ఆర్.ఆర్ ఆర్ట్స్, సైన్స్ కళాశాల మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి జూనియర్, సీనియర్ విభాగాల్లో ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. సీనియర్ విభాగంలో జేఎన్‌టీయూ (మంథని) జట్టు, జూనియర్ విభాగంలో డిల్లీ జూనియర్ కళాశాల (రేకుర్తి, కరీంనగర్) జట్లు విజయకేతనం ఎగురవేశాయి. విజేతలకు కరీంనగర్ అదనపు డీసీపీ వెంకటరమణ, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి, కరీంనగర్ 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి యుగంధర్‌రెడ్డిలు ట్రోఫీలు, పతకాలు, నగదు బహుమతులు అందజేశారు.

– న్యూస్‌టుడే, కరీంనగర్ క్రీడా విభాగం





జూనియర్, సీనియర్ విభాగాల్లో ఉమ్మడి జిల్లా స్థాయి విజేతలు డిల్లీ జూనియర్ కళాశాల, జేఎన్‌టీయూ కళాశాల జట్లకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

ఈనాడు
epaper.eenadu.net



విజేతగా నిలిచిన జేఎన్‌టీయూ మంథని జట్టు

Date : 25/12/2025 EditionName : TELANGANA( PEDDAPALLE )
PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net




గెలుపొందిన జేఎన్‌టీయూ (మంథని) జట్టు

Date : 30/12/2025 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net



గెలిచిన జేఎన్‌టీయూ(మంథని) జట్టు

Date : 02/01/2026 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net



జేఎన్‌టీయూ (మంథని) జట్టు ఉత్సాహం

Date : 28/12/2025 EditionName : TELANGANA ( PEDDAPALLE ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

# 10 వికెట్లతో జేఎన్‌టీయూ విజయకేతనం

ఎస్‌ఎస్‌వీ డిగ్రీ కళాశాల (జగిత్యాల) జట్టు 3 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. జేఎన్‌టీయూ (మంథని) జట్టు 5.3 ఓవర్లలో వికెటు నష్టపోకుండా 56 పరుగులు చేసి, 10 వికెట్ల తేడాతో విజయ కేతనం ఎగురవేసింది. విజేత జట్టులో అరవింద్, 20 బంతుల్లో 27, లోకేష్ 13 బంతుల్లో 23 పరుగులు సాధించారు.

నేటి మ

సీనియర్ విభాగం..

Date : 30/12/2025 EditionName : TELANGANA( PEDDAPALLE )
PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## 3 ఓవర్లలోనే గెలుపు

వాణినికేతన్ కరీంనగర్ జట్టుపై జేఎన్ టీయూ మంథని జట్టు 3 ఓవర్లలోనే విజయ బావుటా ఎగురవేసింది. టాస్ గెలిచిన వాణినికేతన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 47 పరుగులు చేయగా జేఎన్ టీయూ జట్టు 3 ఓవర్లలోనే ఆట ముగించింది. జట్టులో అరవింద్ 11 బంతుల్లో 20 పరుగులు సాధించాడు.

Date : 25/12/2025 EditionName : TELANGANA ( PEDDAPALLE ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

దే



# 3 పరుగులతో మంథని జేఎన్‌టీయూ గెలుపు

జేఎన్‌టీయూ (మంథని) జట్టుకు ప్రతిమ వైద్య కళాశాల(కరీంనగర్) జట్టుకు జరిగిన మ్యాచ్ చివరి బంతి వరకు ఉత్కంఠను రేకెత్తించింది. మొదట బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. ప్రతిమ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 87 పరుగులు సాధించగా, 3 పరుగుల తేడాతో మంథని జట్టు గెలిచింది. జేఎన్‌టీయూ జట్టులో విష్ణు 19 బంతుల్లో 43 పరుగులు చేశాడు.

Date : 28/12/2025 EditionName : TELANGANA ( PEDDAPALLE ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net



...5। పరుగులు,
...యర్ కళాశాల

చాడు.

## జేఎన్‌టీయూ మంథని గెలుపు

ఎస్.ఆర్.ఆర్ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల జట్టు మొదట బ్యాటింగ్ చేసి 7 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయూ(మంథని) జట్టు 6.1 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 58 పరుగులు జేఎన్‌టీయూ (మంథని) జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్స్‌లో తమ బెర్తు ఖరారు చేసుకుంది. విజేత జట్టులో అరవింద్ 18 బంతుల్లో 23 పరుగులు చేసి రాణించాడు.

Medi...



## ఉత్సాహంగా సాగిన మహిళా జట్ల పోటీలు

Date : 02/01/2026 EditionName : TELANGANA ( PEDDAPALLE ) PageNo : 02

epaper.eenadu.net

# రెండోసారి జేఎన్‌టీయూ జయకేతనం

జేఎన్‌టీయూ (మంథని) జట్టు 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్‌లో వరుసగా రెండో సారి విజేతగా

Date : 03/01/2026 EditionName : TELANGANA ( PEDDAPALLE ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

నిలిచింది. గత ఏడాది గెలవగా ఈ ఏడాది అరుణోదయ డిగ్రీ కళాశాల (కోరుట్ల) జట్టుపై వికెట్ల తేడాతో విజయకేతనం ఎగుర సింది. అరుణోదయ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 70 ప గులు చేసింది. జట్టులో అయాజ్ బంతుల్లో 13 పరుగులు, వేణు 2 ఓ ర్లలో 2 వికెట్లతో రాణించారు. త వాత బ్యాటింగ్ చేసిన జేఎన్‌టీయ (మంథని) జట్టు 7.2 ఓవర్లలో 3 వికెట్ల న

lical Partner
ESTD-2003

www.suryaa.com
06 Jan 2026 - Page 9

# రీజియన్ స్థాయి క్రిట్ పోటీల్లో గెలిచి కళాశాల పేరు నిలబెట్టాలి

## - ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్



**సూర్య, సెంటినరీ కాలనీ**

రీజియన్ స్థాయి క్రిట్ పోటీల్లోను గెలిచి కళాశాల పేరును ఇనుమడింప చేయాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల క్రిట్ క్రీడాకారులను ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ కోరారు. ఒక ప్రముఖ దినపత్రిక నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రిట్ టోర్నమెంట్ ను వరుసగా రెండోసారి గెలిచిన మంథని జేఎన్టీయూ క్రిట్ క్రీడాకారులను సోమవారం పేరుపేరునా అభినందించారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ మాట్లాడుతూ టోర్నమెంట్లో ప్రతి మ్యాచ్ లోను సునాయసంగా గెలిచారంటూ కొనియాడారు. ఇదే ఊపును భవిష్యత్తులో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లోను కనబర్చాలన్నారు. కళాశాలలో చదివే క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

# రెండోసారి గెలవడం అభినందనీయం

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ):** 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' క్రికెట్ టోర్నీలో రెండోసారి విజేతగా నిలవడం అభినందనీయమని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ అన్నారు. సోమవారం కళాశాలలో క్రీడాకారులను అభినందించారు. రీజియన్‌స్థాయి పోటీల్లోనూ గెలిచి కళాశాల పేరును ఇనుమడింపజేయాలన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

Date : 06/01/2026 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03

ABN ఆంధ్రజ్యోతి

# క్రికెట్ పోటీల్లో జేఎన్టీయూకు గుర్తింపు తేవాలి

రామగిరి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు రీజియన్ స్థాయి క్రికెట్ పోటీలో గుర్తింపు తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రెండోసారి గెలిచిన మంథని జేఎన్టీయూ క్రికెట్ క్రీడాకారులను కళాశాలలో అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్‌లో నిర్వహించే రీజియన్ స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి కళాశాల పేరును నిలబెట్టాలని సూచించారు. ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

06/01/2026 | Peddapally District | Page : 4
Source : https://epaper.andhrajyothy.com

www.manatelangana.news
మన తెలంగాణ

# కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలి

## జెఎన్‌టియు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ హితవు



మన తెలంగాణ/రామగిరి : రీజియన్ స్థాయి క్రికెట్ పోటీల్లోను గెలిచి కళాశాల పేరును ఇనుమడింప చేయాలని మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ క్రీడాకారులను కోరారు. ఒక ప్రముఖ దినపత్రిక నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వరుసగా రెండవ సారి గెలిచిన మంథని జెఎన్‌టియు క్రికెట్ క్రీడాకారులను సోమవారం పేరుపేరున అభినందించారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టోర్నమెంట్‌లో ప్రతి మ్యాచ్‌లోను సునాయసంగా గెలిచారంటూ కొనియాడారు. ఇదే ఊపును భవిష్యత్తులో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లోను కనబర్చాలన్నారు. కళాశాలలో చదివే క్రీడాకారులకు కావాల్సిన సైకర్యాలు సమకూర్చేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

RNI NO : TEL TEL2023/40567
అక్షర వేదం
తెలంగాణ ప్రజల... గుండె చప్పుడు
తెలుగు దిన పత్రిక
www.aksharavedam.com
06 Jan 2026 - Page 4

# జిల్లాస్థాయి క్రిట్ టోర్నీ విజేతలను అభినందించిన

## - జేఎన్టీయుహెచ్ ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్



**అక్షర వేదం, జనవరి 5 రామగిరి**

ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి క్రిట్ టోర్నమెంట్లో వరసగా రెండవసారి గెలిచిన మంథని జేఎన్టీయూ క్రిట్ క్రీడాకారులను సోమవారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. బులుసు విష్ణువర్ధన్ పేరు పేరునా అభినందించారు. ప్రిన్సిపాల్ చాంబర్లో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రిట్ టోర్నీలో విజేతలుగా నిలిచి క్రిట్ కప్ సాధించడం ఆనందంగా ఉందని, ఇదే ఊపును భవిష్యత్తులో జరగబోయే రీజియన్ స్థాయి క్రిట్ టోర్నీలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో మంథని జేఎన్టీయూ కళాశాల పేరును ఇనుమడింపచేయాలనీ క్రీడాకారులను కోరారు. కళాశాలలో చదివే క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చేందుకు కళాశాల యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, గాడిపల్లీ సునీల్ కుమార్, కళాశాల ఉద్యోగులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.